శాంతకి పాత సినిమాల పిచ్చి. అందుకే ఉదయం పూట ఎక్కడేవా ఓ షో వుందంటే–సిద్ధమై పోతుంది "నీకు పని ఎప్పుడూ వుండేదేలే. సినిమా చూసి వచ్చాక చేసుకోవచ్చు"నంటూ ఆదివారం పొద్దుటే మూడ్ పాడుచేస్తుంది.

# దక్షయజ్ఞమేనా కాదు

కె. రామలక్ష్మి



శాంతని కాదనే శక్తి నాకు లేదు. అసలే లాయరు. అందులోనూ ఆడది. ఇక ఆమె వాదనకి తిరుగుండదు. "బాగుండదోయ్ హాయిగా కూర్చుని కబుర్లు చెప్పుకుందాం. నీ కిష్టం కదా కందిపప్పు పచ్చడి చేయించి–పచ్చిపులుసు పెట్టమంటాను" అని ఎన్ని విధాల పూరించినా ఫలితం వుండదు.

"దానికేంఅది సినిమానుంచి వచ్చేకేనా తినొచ్చు" అంటుంది తాపీగా.

"అబ్బ పరమబోరు! మాటి మాటికీ తెగిపోతూ- ఆ చీకటిపటం ఏం బాగుంటుంది లెద్దూ. పోనీ అంటే తెలుగు సినిమాకి ఇది చాలులే అన్నట్టు ఏ. సి ఆపేసి దొక్కుఫానొకటి వేస్తారు" అన్నాను.

"మరీ మంచిది. ఆగినప్పుడు జరిగినంతవరకు సినిమా నెమరువేసుకోవచ్చు' అంటుంది.

ఇక వాదించలేక, ఏడుపు ముఖంతోనే ఆ పూట సినిమాకి బయలుదేరాను. ఇంతకీ తోడులేకపోతే తోచదు. కామెడీ అయినా ట్రాజెడీ అయినా ఎవరేనాకూడా కూర్చుంటేనే బాగుంటుందంటూ నా ప్రాణాలు తీస్తుంది.

శాంతదీ, నాదీ ఈ జన్మస్నేహంకాదు. అది చాలా జన్మలదై వుంటుదని మా స్నేహితులు వేళాకోళం చేస్తూనేవుంటారు. కాని నా తొందరపాటు తత్వానికి శాంత తాపీ ధోరణికీ సరిగ్గాసరిపోతుంది. అందుకే శాంత నన్నుకాదనదు, నేను శాంతను కాదనను. నా ఆలోచనలు ఆకాశమార్గాన సాగిపోతున్నా నాకాళ్లు నేలమీద ఉండేలాగా చూస్తూ వుంటుంది నా లాయరమ్మ.

మేం థియేటరు చేరేసరికి సరిగ్గా టైమైపోయింది. టిక్కెట్టు తెచ్చి లోపలికి రమ్మని నాకు పురమాయించి అర్జెంటుగా హాల్లోకి వెళ్లింది. శాంతకి ప్రకటనలలో కూడా ఏదీ మిస్ కాకూడదు. "సరదాగా చూద్దానికేంపోయింది?" అంటుంది దానికి బదులేముంటుంది?!

హాలు ఖాళీ అనలేంగాని చాలా సీట్లు ఖాళీగా వున్నాయి. లైట్లు ఆర్పకుండానే న్యూసు రీలు చూపెట్టేస్తున్నాడు. అంటే సినిమా చాలా పెద్దదన్నమాట-ఆ పరేటరు ఇష్టం వచ్చినట్లు ఎడిట్ చేస్తూ చూపిస్తున్నాడు.

'ఇంతకీ ఏం సినిమా?' అడిగాను శాంత పక్కసీటులో కూలబడుతూ.

"పేపరు ప్రకారం దక్షయజ్ఞం. మరి ఏం చూపిస్తాదో- చూడాలి" అందినా

ముఖంలోకి చూసినవ్వుతూ.

సాధారణంగా ఈ ఉదయం ఆతన్ని నమ్మ దానికి రేడు పిటీలో. ఒకటి వేస్తామని — ఏ సినిమా ప్రింటు దొరికితే దాన్ని ఆడేస్తూ వుంటారు.

న్యూసు రీలై సినిమా ప్రారంభం అయింది - సంగీతం అతి కర్ణ కఠోరం గానూ పిక్చరు అతి దౌర్భాగ్యంగానూ ప్రారంభం అయింది.

"ఇది చూస్తూ గడపాలా? ఆదివారం పూటానూ?" అడిగాడు.

"చూస్తూవుండు. కాస్త సాగితే నువ్వే అన్నీ మరిచిపోయి చూస్తావు" అంది.

దక్షయజ్ఞం అతుకుల బొంతగా సాగిపోతోంది. ఆపరేటరు - పన్నెండున్నరకల్లా సినిమా ముగించాలని పద్యాలనీ పాటలనీకూడ కత్తిరించేస్తున్నాడు.

దక్షుని యజ్ఞశాలకి శివుడు వచ్చి పార్వతి అగ్నికాహుతి అయి పడిపోవడం చూస్తాడు అంతే! ఓ జడపీకి వీరభద్రుణ్ణి సృష్టించి - వూరుకోక విలయ నృత్యం ప్రారంభించాడు. ఆపరేటర్ కూడ సినిమా కథలో పడిపోయాడో ఏమో కత్తిరింపులు తగ్గాయి. "అబ్బ పాతసినిమాలు ఎంత లౌడ్‌గావుంటాయి" అన్నాను.

"ఆ కొత్త సినిమాలో సంగీతంలాగ!" అంది నవ్వుతూ

సినిమా ముగిసేసరికి- నిట్టూర్చకుండా వుండలేకపోయాను.

"ఎందు కంత నిట్టూర్పు" అంది- ఓ ఆటోని ఆపుతూ. ఇద్దరం ఎక్కాం. ఆటో రొదలో నా వివరణ ఎక్కడ వినబడుతుంది? నోరు మూసుకు వూరుకున్నాను. మా యింటి ముందు ఆగింది ఆటో. డబ్బిచ్చి పంపేసి లోపలపడ్డాం.

పిల్లలు ఆటలకి పోయారేమో ఇల్లు స్వర్గంలాగ ప్రశాంతంగా వుంది. ఆయన క్యాంపుకి వెళ్ళారేమో ప్రాణానికి విశ్రాంతిగా వుంది.

"ఎందుకు నిట్టూర్చావో - చెప్పావే కాదు" అంది కాళ్ళూ, చేతులూ కడుక్కుంటూ.

నూకాలు వడ్డిస్తుంటే భోజనం అయిందనిపించా. మరీ పాత ప్రింటు - తలనొప్పి వచ్చేసింది. కాని మనస్సు పార్వతికి జరిగిన పరాభవాన్ని గురించి ఆలోచిస్తూంది. అదే శాంతతో అన్నాను.

"ఇందుకా నిట్టూర్చావు?" మంచం మీద నడుము వాలుస్తూ అడిగింది.

"ఒక్క అందుకేకాదు శాంతా ఏమిటో ఆడజన్మ అనిపించింది. అటు భర్త, యిటు కన్నవాళ్ళు - ఎవరూ ఒకరికొకరు తక్కువకాదుకదా ఆడదాని సృష్టిలో అందుకే పెళ్ళికి ముందుకంటే పెళ్ళి తరువాత ఆమె జీవితం అడకత్తెరలో పోక చెక్కలాగ అయిపోతోందేమో? ఏమంటావు?" అడిగాను. శాంత ఏం మాట్లాడలేదు.

అంటే- శాంతకేదో సంఘటనజ్ఞాపకం వచ్చివుండాలి.

ఎందుకామౌనం తెలివిగా ఏదో అనక? వేళాకోళంగా అన్నాను.

శాంత నవ్వేస్తూ: ఇలాంటి విషయంలో వేళాకోళానికి తావుండదు లక్ష్మి. నాకో సంఘటన జ్ఞాపకంవచ్చింది.... అది జరిగి చాలారోజులైందిలే" అంది.

గదిలో వాతావరణం స్తంభించినట్టుంది నాకు. శాంతలో గాంభీర్యం దట్టమైన మేఘంలాగా దిగిందక్కడ. చెప్పు. మరీ సస్పెన్సుతో ఛస్తున్నాను.

సరిగ్గా సర్దుకు పడుకుంది శాంత.

"అది చాలా గమ్మత్తుగా జరిగిందిలే. నీకు జ్ఞాపకం వుందా? మేం వుండే పాత యింటికి చివరగా ఒక ముసలాయనవుండే వాడు!" అడిగింది.

"ఆ! ఉన్న ఒక్కకొడుకూ దుబాయి వెళ్ళాడు. కూతురికి పెళ్ళిచేశాడు ఆయనేనా?" అడిగాను. శాంతకి తెలిసినవాళ్ళంతా దరిదాపు నాకూ పరిచయమే.

ఆయన ఒకసారి చాలా ఆదరాబాదరాగా నా ఆఫీసుకి పరిగెత్తి వచ్చాడు. బాగా చీకటిపడింది. నేను చాలా ముఖ్యమైన కేసు ప్రిపేరవుతున్నాను తరవాత రండి అని చెప్పేసరికి, అంత పెద్దాయనా చిన్నపిల్లాడిలాగా ఏడవడం ప్రారంభించాడు. నాకేం పాలుపోలేదు. ఆయన చెప్పదల్చుకున్నదేదో విని ఒదుల్చుకోవడం తేలిక అని తోచింది. సరి - కూర్చుని - చెప్పండి అన్నాను" ఆగింది శాంత.

"ఆ ముసలాయన గుండులాంటిమనిషి కదా - ఎందుకలా బెంబేలెత్తిపోయాడు? నీ కాశ్చర్యంవెయ్యలేదూ?" అడిగా.

"బలవత్తరమైన కారణం లేకుండా అంత పెద్దమనిషి డీలాపడిపోతాడని నేనెలా అనుకుంటాను? పాపం .... నేనాపూట కూర్చోపెట్టి వినివుండకపోతే ఏ నుయ్యో గొయ్యో చూసుకునేవాడేమో అనిపిస్తుంటుంది నాకు.

ఎండతీవ్రత తగ్గి నీడలు వాలిపోతున్నాయి. కిటికీలోంచి ఎండపడి మంచం మీద నడయాడుతోంది. కాఫీటయిము అయినట్టుంది అడక్కుండానే నూకాలు కాఫీ పట్టుకొచ్చి అందించింది.

'నీపూర్వ జన్మపుణ్యం యి నూకాలు కదూ?' అడిగింది శాంత. నాకు ఒళ్లుమండిపోయింది- బ్రేక్‌కి అసలే మంచిసస్పెన్సు

# నిస్సహాయత

ఎన్ని దీపమ్ములు-మతాబూ లెన్నియిచట
కాల్చుచుండిరో గాఢాంధకారపటలి
పారద్రోలంగ కాని యభాగ్యమేదో
ఆవరించెను, వీరి ప్రయత్నములకు.


తొలగి పోలేదు చీకటుల్; వెలుగురేక
లుద్భవింపలేదు-విషాద ముగ్రరూప
తాండవంబున శ్రుతిలయల్ తప్పనట్టి
గీతములు పాడెడిని గొంతు గీరపోవ.

ఆది నుండి యంతముదాకా ఆగకుండ
తిరిగె భూచక్ర మొక్కటి విరులుచిమ్మి
తొలుతనే కొడిగట్టె తా విలిచెనొకటి
దాని పాటున కెవడు బాధపడు నిపుడు.

పొలుచు నానల కాకర పూవువత్తి
స్వార్థపుంబూలు విరజిమ్మి సగముకాలి
ఆరిపోయె, దాని నవల పారవైవ
ఎన్నియో కొంపలను కాల్చుచున్నదిచట.

సాయమునకు పెద్దగ కేకవేయబూన
గొంతు పెగలదు-కడు భీతికూడి వచ్చి
నన్ను గాంచి వికటముగా నవ్వుచుండి
రెవ్వరోవారు చీకటి నెఱుగరాదు.

—మొవ్వ వృషాద్రిపతి




యింటిదగ్గిరే వుంది. వెడుతూంటే ఏమైనా కావాలా అమ్మా అని అడిగాడట.

నాకేం అక్కర్లేదు నాన్నా. ఎన్నాళ్లని యిస్తారు. ఇవాళ నాకే రావాలని పించి వచ్చాను. వెళ్లివస్తాను నాన్నా. అంటూ రిక్షాఎక్కి వెళ్లిందట. అప్పుడు చీకటిపడనే లేదు. ఇంకో గంటకల్లా ఆదరా బాదరాగా రిక్షావాడువచ్చి చెప్పాట్ట అమ్మాయిగారికి అగ్గిప్రమాదం అని.... ముసలాయన ఏం చేయాలో పాలుపోక- అటూ యిటూ తచ్చాడుతున్నాడట కాలుకాలిన పిల్లిలాగ. ఇంతలో పోలీసులు రావడంతో- యింటి తలుపేనా వేయకుండా నాదగ్గిరకి పరుగెత్తి వచ్చాడు...." ఆగింది శాంత.

"అసలేం జరిగింది?"

"ఏం జరుగుతుంది? కిరసనాయిలు పోసి కాల్చారు. ఆమెని ఆస్పత్రికి తరలించి యీయనగారిలా పోలీసుకంప్లయింటు యిచ్చాడు- అతి తెలివిగా తనమీదకి నేరం రాకుండా చూసుకునే ఆత్రంలో- ఆస్పత్రిలో అమ్మాయి పూర్తిగా చచ్చిందో లేదోకూడా చూసుకోలేదు.... ముసలాయనతోపాటు నేను పోలీసుస్టేషనుకి వెళ్లాను. తీరావెళ్ళేసరికి- ఇన్‌స్పెక్టరుగారు చెప్పారు అమ్మాయి పోడానికి ముందు వాఙ్మూలం యిచ్చిందట. ఆరోజుకూడా డబ్బుతెమ్మని పంపుతూ ఐదువేలుకావాలి తేకుండా రాకు వస్తే చస్తావు అనిహెచ్చరించాడట భర్త.

'అది సరేగాని ముందునువ్వా ముసలాయన గురించి చెప్తావా లేదా?' కోపం. విసుగు ముంచెత్తాయి నన్ను.

"చెప్పకుండా వెళ్లనిస్తావా ఏమిటి?" నవ్వుతూ శాశీ కప్పు నూకాలుకే అందించింది.

"ఆయనమీద అల్లుడు పోలీసులకి పిర్యాదు చేశాట్ట." "ఎందుకు? పాపం- కూతుర్ని పెట్టుకుని ఎవరేనా అలాఎందుకు చేస్తాడు, ముసలాయన మంచివాడు.

"మంచివాడు కనకనే పోలీసులువచ్చారట ప్రశ్నించాలంటూ. పెరటిదారిన వాదగ్గిరికి పారిపోయివచ్చాడు.

"ఇంతకీ అల్లుడిగారి కంప్లయింటు ఏమిటి? కట్నం యిస్తానన్నది యివ్వలేదనా?" వేళాకోళంగా అడిగాను.

"అదయితే కథ మామూలే కద.... కూతుర్ని ఆత్మహత్య చేసుకునేలా చేశాడని. అది హత్యేనని."

"ఏమిటి?" నమ్మలేనట్టు అడిగాను.

"అవును. తనభార్యని తనమామగారు చావమని ప్రోత్సహించాడని పోలీసులకు చెప్పాడు. వాళ్లు రంగంలోకి దిగారు.... ఇంతకీ అసలు జరిగినది ఏమిటో తెలిస్తే ఆశ్చర్యపోతావు లక్ష్మీ" అంది శాంత.


"ముందుచెప్పు, ఇంక పిల్లలు వచ్చేస్తారు...." తొందర చేశాను.

"నేను ముసలాయన చెప్పిందిపూర్తిగా నమ్మి పని ప్రారంభించాను నెలకోసారేనా పెళ్లాన్ని డబ్బు తెమ్మని తండ్రి దగ్గిరకి పంపేవాడట అల్లుడు. కొన్నాళ్లకి అమ్మాయి అడగకపోయినా ఎంతోకొంత చేతిలో పెట్టి పంపిస్తుండేవాడట. కాని ఆఖరుసారి వచ్చినప్పుడు...." శాంత మాటని ఆపేస్తూ 'కొంపతీసి అమ్మాయి చచ్చిపోలేదు కదా?' భయంగా అడిగాను.

"దీన్నే రామయణం అంతావిని రాముడికి సీతేమవుతుందని అడగడం అంటారు. మామగారిమీద హత్యానేరం మోపాడని చెప్పానుకదా" విసుక్కుంది శాంత.

"సారీ, మరిచిపోయాను- ఆత్రంలో" నెమ్మదిగా అన్నాను. ఎండపోయింది. కాస్త చల్లనిగాలి కిటికీలోంచి వస్తూంది. చూస్తూండగానే చుట్టూలోకం సనసన్నని చీకటి తెరలోకి జారిపోతోంది.

"అమ్మాయి ఆరోజు చీకటిపడేదాకా



కాని అమ్మాయి యిక తండ్రిని అడగ దలచలేదు. అందుకే చాలాసేపు కూర్చుని వెళ్ళింది రిక్షా పూర్తిగా దిగకుండానే భర్త నిలదీశాడట. ఏం బదులు చెప్పిందో గాని టిన్ను కిరసనాయిలు నెత్తిన గుమ్మరించి అగ్గిపుల్ల గీశాడు. రిక్షావాడు మంటలు చూశాడు యింటికి పరుగెట్టి ముసలాయనకి చెప్పాడు. ఆతరవాత జరిగింది. నీకు చెప్పానుగా."

ఆగింది శాంత.

"తండ్రి చంపాడని ఎందుకు చెప్పాడు?"

"దబ్బివ్వను. నన్ను పీడించకు. ఇకచావు అని తండ్రిఅన్నాడని పౌరుషం వచ్చి తన భార్య ఆత్మహత్య చేసుకుందని అల్లుడి వాదన. పిచ్చివాడు, చచ్చిపోయే దాకా భార్య దగ్గర వుండి వుంటే- "ఆగింది" శాంత. "ఆ( ఇంకో భార్య కట్నం చావు కాక ఆత్మహత్యగా నిరూపించబడేది!

"పరవాలేదే, నీకూ శాస్త్ర జ్ఞానోదయం అవుతున్నట్టుందీమధ్య" నవ్వింది శాంత

"సహవాస దోషం" నవ్వాను.

"తండ్రి అవమానిస్తే ఆత్మార్పణ చేసుకున్న భార్యమీద జాలి.; పరిస్థితికి పౌరుషం ప్రదర్శించిన శివుడు- చాలా గొప్ప మనసున్నవాడు లక్ష్మి. కాని యినాటి యీ అల్లుడి కలాంటి పౌరుషం కాదు సరికదా- "స్టాప్ స్టాప్, వాళ్లు దేవుళ్లు మనం మనుషులం."

"అంటే-?"

"దక్షయజ్ఞం ఆడదాని పౌరుషానికి చిహ్నం. మగవాడి భార్యాలాలసతకి కూడా చిహ్నమే....తన భార్య చావుకి కారణం అయిన మామగారి అంతు చూశాడు ఆనాడు శివుడు- కాని దేవుళ్లపై నమ్మకం వుండి కూడా మామల అంతు భార్యలద్వారా చూడడానికి చూస్తున్నారు యినాటి వాళ్లు .... దక్షయజ్ఞం చూస్తూ వుంటే నాకేమనిపించిందో తెలుసా? అప్పుడే ఆడదాని పరిస్థితి మెరుగ్గా వుందనిపించింది. నానాటికి తీసికట్టయి పోతూన్న స్త్రీ జాతి ప్రతిపత్తికి-కారణం...." శాంత మాటల మధ్యలో ఆపేస్తూ- "మనమే- ఆడవాళ్లం!" నవ్వుతూ అన్నాను. "అరె ఒప్పుకుంటున్నావే?" అంది శాంత.

ఒప్పుకోక తప్పదం లేదు శాంతా- పౌరుషం రావాలి.కానిరాదు, లేదు, జీవచ్ఛవాలలాగా భర్తల చాటున బ్రతకడానికేనా సిద్ధంగాని....తెగించరు.

"పిచ్చిదానా తెగిస్తున్నారని యీ చావులు నిరూపించడంలేదా? వాళ్ల మానసిక స్థితికి కించిత్తు కూడా విలువ నివ్వని మగవారికిది కనువిప్పు కాదా?" అంటూ లేచింది శాంత.

అవతల కారుహారన్ వినిపించింది. "మీ ఆయనని నన్ను దింపి రమ్మను లక్ష్మి-" అంటూ చేతి సంచి అందుకుని బయటికి నడిచింది శాంత

కారెక్కుతూంటే "వచ్చే ఆదివారం.. అంటూ చేయూపుతున్న శాంతని భయంగా చూస్తూ. అప్పుడేమిటీ వరవిక్రయమా? నాక్యకుల్కమా?" సణుకున్నాను!


దీపావళి శుభాకాంక్షలతో!



ప్రింటింగ్ ప్రెస్‌లకు కావలసిన తెలుగు, ఇంగ్లీషు టైపులు నిపుణులైన పనివారలతో ఆటోమాటిక్ మెషీన్లపై తయారుచేసి సకాలంలో సప్లయి చేయువారు

# శ్రీనివాస టైప్ ఫౌండ్రి

క్వాలిటీ ప్రింటింగ్ టైపులు ఉత్పత్తిదారులు

గోపువారి వీధి, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ-2.

ఫోన్ : 74784.